ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన (ఎస్.సి.-ఎఫ్) శాఖ – అవినీతి నిరోధక శాఖ – తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల ప్రత్యేక ట్రయిల్ కోర్టులోని అవినీతి నిరోధక శాఖ న్యాయ విభాగానికి (5) అదనపు పోస్టులు అంటే, రెండు (2) లీగల్ అడ్వైజర్లు-కం-స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రెండు (2) జూనియర్ స్టెనోలు / టైపిస్టులు మరియు ఒక (1) ఆఫీస్ సబార్డినేటు - మంజూరు ఉత్తరువులు - జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్ సి.ఎఫ్) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.208 **తేదీ :29-01-2019**

ఈ క్రింది వాటిని చదవండి.

1. సాధారణ పరిపాలన (ఎస్ సి.ఎఫ్) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం. 136, తేదీ16-06-2016.
2. ఆంతరంగిక (న్యాయస్థానములు.ఎ) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం. 131, తేదీ 02-12-2016.
3. సాధారణ పరిపాలన (ఎస్.సి.-ఎఫ్) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం. 89, తేదీ 20-07-2017.
4. ఆర్థిక (హెచ్ఆర్.II) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం. 171, తేదీ 21-09-2017.
5. డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి లేఖలు సి.నెం. 24/ఎ2/2017, తేదీ 23-08-2017 మరియు 15-12-2018.
6. సాధారణ పరిపాలన (ఎస్.సి.-ఎఫ్) శాఖ వారి జి.ఓ.ఎంఎస్.నెం. 70, తేదీ15-05-2018.

ఉత్తరువు :

అవినీతి నిరోధక శాఖకు చెందిన రాజమండ్రి మరియు ఏలూరు రేంజ్‌లకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల విచారణ కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక కోర్టును పై 2వ నిర్దేశంలో ఏర్పాటు చేసింది. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలోని సదరు ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన సదరు కోర్టుకు ప్రభుత్వం ఇరవై ఆరు (26) పోస్టులను పై 4వ నిర్దేశంలో మంజూరు చేసింది.

2. ప్రభుత్వం, హైదరాబాదులోని గౌరవ ఉన్నత న్యాయస్థానాన్ని సంప్రదించి, కర్నూలు, విశాఖపట్నం, విజయవాడ మరియు నెల్లూరులలో ప్రస్తుతం ఉన్న నాలుగు (4) ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల ప్రత్యేక న్యాయస్థానాలను ‘‘2016, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక న్యాయస్థానాల చట్టం క్రింద నేరాలను వేగంగా విచారించే నిమిత్తం ప్రత్యేక న్యాయస్థానాలుగా’’ పై 3వ నిర్దేశంలోని జి.ఓ.లో ప్రకటించింది.

3. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల విచారణ కోసం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులో ఏసిబి తరఫున కేసులను దాఖలు చేయుటకుగాను, అవినీతి నిరోధక శాఖ న్యాయ విభాగమునకు (5) అదనపు పోస్టులు అనగా - రెండు (2) లీగల్ అడ్వైజర్లు-కం-స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రెండు (2) జూనియర్ స్టెనోలు / టైపిస్టులు మరియు ఒక (1) ఆఫీస్ సబార్డినేటును మంజూరు చేయవలసినదిగ డైరెక్టర్ జనరలు, అవినీతి నిరోధక శాఖ, విజయవాడ వారు పై 5వ నిర్దేశంలో కోరినారు.

4. హైదరాబాదులోని గౌరవ ఉన్నత న్యాయస్థానాన్ని సంప్రదించి రాజమండ్రిలోని ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల విచారణ కోసం ప్రత్యేక కోర్టును ‘‘2016, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కోర్టుల చట్టం క్రింద నేరాలను వేగంగా విచారించే నిమిత్తం ప్రత్యేక కోర్టుగా’’ పై 6వ నిర్దేశంలోని జి.ఓ.లో ప్రభుత్వం ప్రకటించింది.

5. మొత్తం అంశాన్ని పరిశీలించిన తరువాత, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రిలో ఎస్పిఇ మరియు ఏసిబి కేసుల విచారణ కోసం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులో అవినీతి నిరోధక శాఖ తరఫున కేసులను దాఖలు

చేయడానికి అవినీతి నిరోధక శాఖ న్యాయ విభాగంలో ఈ క్రింది విధముగా ఐదు (5) అదనపు పోస్టులను వాటికి ఎదురుగా పేర్కొన్న వేతన స్కేల్సులో ఇందువెంట మంజూరునకు ప్రభుత్వం ఆమోదించడమైనది.

వరుస సంఖ్య	పోస్టు పేరు	వేతన స్కేలు (రూ.)	మంజూరు చేసిన పోస్టుల సంఖ్య
1.	లీగల్ అడ్వైజర్-కం-స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్	37100-91450	2
2.	టైపిస్టులు / జూనియర్ స్టెనోలు	16400-49870	2
3.	ఆఫీస్ సబార్డినేట్	13000-40270	1

6. పై (5)వ పేరాలో మంజూరు చేసిన సిబ్బంది, ప్రస్తుతం అమలులో ఉన్న నియమాల ప్రకారం అవినీతి నిరోధక శాఖలో ప్రస్తుతం ఉన్న అదేవిధమైన పోస్టులకు అనుమతించదగ్గ అదనపు ఇంటి అద్దె భత్యం మరియు అన్ని భత్యాలను పొందడానికి అర్హులు.

7. ఈ వ్యయాన్ని "2052 – సచివాలయ సాధారణ సర్వీసులు – 092 – ఇతర కార్యాలయాలు – 05 – అవినీతి నిరోధక శాఖ (జిల్లా కార్యాలయాలు) ఖాతా పద్దు నుండి పొందవచ్చును."

8. ఈ ఉత్తరువును 02-08-2018 మరియు 30-08-2018 వ తేదీగల ఆర్థిక (ఎఫ్ఎంయు. హెచ్&సి) శాఖ, యు.ఓ.నెం. 31021/31/2018 ద్వారా మరియు 21-01-2019 వ తేదీగల యు.ఓ. నెం. 31021/31/2018 ద్వారా వారి ఆమోదంతో జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీచేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.

ఖజానా మరియు ఖాతాల సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

వేతనాలు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

అకౌంటెంట్ జనరల్ (ఏ మరియు ఇ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి.

నకలు :

ఆర్థిక (ఎఫ్ఎంయు. హెచ్&సి) / (ఎఫ్ఎంయు.జిఏడి-I)/(బడ్జెట్) శాఖ వారికి.

సాధారణ పరిపాలన (మంత్రిమండలి) శాఖ, యు.ఓ.నోట్.నెం. 539/2018, తేదీ : 27-12-2018 వారికి.

ఎస్.ఎఫ్./ఎస్.సి.

// ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారి(ఎస్.సి.)